

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టరు శ్యామ్‌ప్రసాద్, ఇన్‌ఛార్జి పీవో అశుతోష్ శ్రీవాత్సవ్, అధికారులు

పీవీటీజీల్లో ప్రగతి వెలుగులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్రం ప్రణాళికలు అమలు చేస్తోందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా అక్టోబరు 2న ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని పీవీటీజీ గ్రామాల్లో చేపట్టిన ప్రగతి కార్యక్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో కార్యక్రమం ఏర్పాట్లను పీవో అశుతోష్ శ్రీవాత్సవ్‌తో కలిసి పరిశీలించారు. జిల్లా నుంచి మంత్రి జి.సంధ్యారాణి పాల్గొంటారని తెలిపారు.

కదిలొచ్చె పైడితల్లి.. భక్తులు ప్రణమిల్లి

అమ్మా.. పైడిమాంబ.. జైజై పైడితల్లి.. ఎవరి నోట విన్నా.. అదే స్మరణ.. పెదతాడివాడ నుంచి విజయనగరం వరకు సిరిమాను తీసుకొచ్చే దారులన్నీ భక్తజన జాతరే. పల్లెలన్నీ పులకింతే.



చెట్టుకు గాట్లు పెడుతున్న విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సతీమణి లక్ష్మీసింధు, పూజారి వెంకటరావు తదితరులు

విజయనగరం కంటోన్మెంట్/డెంకాడ, న్యూస్‌టుడే: పైడితల్లి జాతరలో ప్రధాన ఘట్టం సిరిమాను సంబరం. ఉత్సవం నాడు లక్షల మంది భక్తులు విచ్చేస్తారు. మహిమాన్వితమైన సిరిమాను, ఇరుసుమాను వృక్షాలు ఈ ఏడాది డెంకాడ మండలం పెదతాడివాడలో మజ్జి అప్పారావు కల్లంలో సాక్షాత్కరించాయి. శనివారం ఉదయం పూజారి బంటుపల్లి వెంకటరావు, దేవస్థానం సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాదరావు, పైడిమాంబ దీక్షాధారులు, భక్తులు వృక్షానికి పసుపు, కుంకుమలు సమర్పించి దీపారాధనలతో అఖండ అర్చనలు నిర్వహించారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తానికి వేదపండితులు తాతా రాజేష్, సాయికిరణ్ శర్మ, అచ్యుత నాగేంద్రశర్మ, దూసి కృష్ణమూర్తిలు మంత్రాలు, నీలయ్య, వెంకటరమణ నాదస్వరాల నడుమ గొడ్డళ్లతో గాట్లు పెట్టి మానుగా మలిచే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టారు. అక్కడే సాక్షాత్కారమైన ఇరుసుమానుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పారవశ్యంతో చేసిన జై పైడిమాంబ స్మరణతో ఆ ప్రాంగణమంతా ప్రతిధ్వనించింది. విజయనగరం, నెల్లిమర్ల శాసనసభ్యులు పూసపాటి అదితి గజపతిరాజు, లోకం మాధవి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జడ్పీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు కర్రోతు బంగార్రాజు, ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సతీమణి లక్ష్మీసింధు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, వృక్షం యజమాని కుటుంబ సభ్యులు పాల్గొని గాట్లు పెట్టారు. ఈ సందర్భంగా చెట్టు యజమాని మజ్జి అప్పారావు 2,000 మందికి, గ్రామ పెద్దలు 10,000 మందికి అన్నదానం చేశారు.



వృక్షాన్ని భూదేవి నుంచి వేరు చేసిన ప్రాంతంలో భక్తుల సందడి

సనాతన రక్షణ బోర్డు అవసరం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: హిందూ సనాతన రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని హిందూ చైతన్య వేదిక సభ్యులు డిమాండు చేశారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై పార్వతీపురం పాత బస్టాండు నుంచి బెలగాం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆలయంలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైకాపా పాలనలో హిందువుల మనోభావాలను కించపర్చిన వారికి శిక్షలు పడలేదన్నారు. హిందూ దేవస్థానాల్లో ఉంటున్న అన్యమతస్థులను తొలగించాలని, ప్రతి ఆలయంలో హిందువులనే ధార్మిక మండలి కమిటీలో నియమించాలని కోరారు.



కల్యాణ వేంకటేశ్వర ఆలయం వద్ద నినాదాలు చేస్తున్న హిందూ చైతన్య వేదిక సభ్యులు

రాష్ట్ర పండగగా గుర్తించాలి



మాట్లాడుతున్న కొండలరావు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ కోటదుర్గమ్మ ఉత్సవాలను రాష్ట్ర పండగగా గుర్తించాలని ఉత్సవ కమిటీ పర్యవేక్షకుడు పల్లా కొండలరావు కోరారు. దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యే జయకృష్ణ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు చెప్పారు. ఉత్సవాల నిర్వహణపై శనివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పండగగా గుర్తిస్తే ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేస్తుందని, వాటితో ఉత్సవాలు మరింత వైభవంగా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా నియమించారు.

★ రోజూ ఏడు వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు రూ.లక్ష ఖర్చవుతుందని, దాతల నుంచి ఈ మొత్తం సేకరించాలని కమిటీ నిర్ణయించింది.

★ ఈ ఏడాది అంతరాలయ దర్శనాలు ప్రముఖులకుమాత్రమే కల్పించనున్నారు.

★ నిజరూప దర్శనం రోజున అమ్మవారి ఫొటోలు తీయడం నిషేధం.

★ పౌరాణిక నాటకాల్లో పేరుగాంచిన సురభి నాటక సమాజం కళాకారులతో రెండ్రోజుల పాటు ప్రదర్శనలు. స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకు వారికీ అవకాశం.







(c) eenadu

సీఐలు, ఎస్సైల బదిలీ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం రేంజ్ పరిధిలో పలువురు సీఐలు, ఎస్సైలను బదిలీ చేస్తూ డీఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు బదిలీ అయ్యారు.

సీఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ ప్రాంతం
బి. లక్ష్మణరావు	వీఆర్, విశాఖ	విజయనగరం గ్రామీణం
కె. వైకుంఠరావు	వీఆర్, విశాఖ	పీసీఆర్, విజయనగరం
ఎల్. అప్పలనాయుడు	వీఆర్, విశాఖ	సోషల్ మీడియా, సైబర్ సెల్
ఎం. శ్రీనివాసరావు	వీఆర్, విశాఖ	వీఆర్, పార్వతీపురం మన్యం
జి. దేముడుబాబు	సోషల్ మీడియా పార్వతీపురం	డీఎస్‌బీ పార్వతీపురం
ఎ. ప్రసాద్‌రావు	వీఆర్, విశాఖ	డీటీసీ, పార్వతీపురం
టి. కాంతికుమార్	వీఆర్, విశాఖ	కొఠియా, పార్వతీపురం

ఎస్సై పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రాంతం
పి. నారాయణరావు	వీఆర్, పీవీపీ	కురుపాం పీఎస్
ఎన్. ప్రశాంత్‌కుమార్	వీఆర్, పీవీపీ	జియ్యమ్మవలస
పి. అనిష్	జియ్యమ్మవలస	చినమేరంగి
వై. అమ్మన్నరావు	వీఆర్, పీవీపీ	సీతంపేట
ఎం. జగదీష్‌నాయుడు	సీతంపేట	ఎస్ఐ-2, సాలూరు
ఎస్‌కే. ఫక్రుద్దీన్	వీఆర్, పీవీపీ	దిశ, పార్వతీపురం
ఎం. పాపయ్య	వీఆర్, పీవీపీ	ట్రాఫిక్, పార్వతీపురం
ఎన్. శంకరరావు	వీఆర్, పీవీపీ	డీఎస్‌బీ, పార్వతీపురం
ఎం. మోహనరావు	వీఆర్, పీవీపీ	పీసీఆర్, పార్వతీపురం
బి. దేముడు	వీఆర్, పీవీపీ	డీఎస్‌బీ, పార్వతీపురం
వై. సురేష్	వీఆర్, పీవీపీ	దిశ, పార్వతీపురం
జి. అప్పారావు	వీఆర్, పీవీపీ	దిశ, పార్వతీపురం
పి. సత్యనారాయణ	వీఆర్, పీవీపీ	సీసీఎస్, పార్వతీపురం
జీవీ రమణ	వీఆర్, పీవీపీ	దిశ, పార్వతీపురం
డబ్ల్యూ. మణిబాబు	వీఆర్, పీవీపీ	దిశ, పార్వతీపురం
ఎస్‌కే. మస్తాన్	వీఆర్, పీవీపీ	దోనుభాయి

వరద బాధితులకు రూ.4.89 లక్షల విరాళం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: వరద బాధితుల సహాయార్థం దాతలు అందించిన విరాళాల మొత్తం రూ.4.89 లక్షల చెక్కును ఎమ్మెల్యే అదితి గజపతి రాజు శనివారం కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్‌కు అందజేశారు.

పెరిగిన కార్మికుల వేతనాలు

విజయనగరం అర్బన్, కోట, న్యూస్‌టుడే: జిల్లాలో దినసరి కార్మికుల వేతనాలు పెరిగాయి. గతేడాది కంటే 10.12 శాతాన్ని పెంచుతూ జిల్లాస్థాయి వేతనాల కమిటీ నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల నియంత్రణ, పాక్షిక నియంత్రణలో పని చేసే ఎన్ఎంఆర్, రోజువారీ కార్మికులకు ఇది వర్తిస్తుంది. పెంచిన వేతనాలు 2025 జూన్ 30 వరకు అమలవుతాయని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్ తెలిపారు. శనివారం తన ఛాంబర్లో కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రణాళిక అధికారి పి.బాలాజీ, కార్మికశాఖ ఉప కమిషనర్ ఎన్.సుబ్రహ్మణ్యం, ఆర్అండ్‌బీ ఈఈ ఎం.జేమ్స్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి

రోజుకు వేతనం.. (రూ.లో)

కార్మికులు	అర్బన్	గ్రామీణం
నిపుణ కార్మికులు	700	680
నైపుణ్యం లేనివారు	485	465
కొంత నైపుణ్యం	590	560
ఎక్కువ నైపుణ్యం	910	850

ప్రతి ఇంట్లో సౌర విద్యుత్తు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఇంట్లో సౌర విద్యుత్తు వినియోగించుకునేలా చైతన్యపర్చాలని జేసీ సేధుమాధవన్ ఆదేశించారు. పీఎం సూర్యఘర్ యోజనపై శనివారం అధికారులతో సమీక్షించారు. ఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీపీవో శ్రీధర్‌రాజా పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న సంయుక్త కలెక్టర్ సేధుమాధవన్

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి





RAMOJI FILM CITY

సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

హైకోర్టు న్యాయమూర్తుల పరామర్శ

బెలగాం, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబాన్ని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.రాజశేఖర్ రావు, జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి పరామర్శించారు. ఇటీవల మానవేంద్రనాథ్‌రాయ్ తల్లి విజయలక్ష్మి మృతి చెందారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తులు శనివారం పార్వతీపురంలోని ఆయన ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతికి కారణాలు తెలుసుకున్నారు. విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.సాయికళ్యాణచక్రవర్తి, పార్వతీపురం జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి ఎస్.దామోదరరావు, పార్వతీపురం, బొబ్బిలి ఏడీజేఎం కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పరామర్శించారు. అంతకు ముందు న్యాయమూర్తులు బెలగాంలోని వేంకటేశ్వర కోదండరామాలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. వారిని ఎస్పీ మాధవరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రామాయణం.. విలువల పెద్దబాలశిక్ష



సదస్సులో వైదేహి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: రామనారాయణంలో శ్రీరామాయణ శంఖారావం సదస్సు రెండో రోజు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపింది. పలువురు పీఠాధిపతులు, ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు తమ ప్రసంగంతో రామాయణ ప్రామాణికతను పెంచేలా సదస్సుకు నిండుదనం తెచ్చారు. ధర్మం, విలువలు, యజ్ఞాలు, రామరాజ్యం తదితర అంశాలను అధర్వణ వేద విద్వాంసులు గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు, కృష్ణమూర్తి, ఉలిమిరి వెంకట సోమయాజులు వివరించారు. రామాయణం విలువలతో కూడిన పెద్దబాలశిక్షగా అభివర్ణించారు. ఈ సందర్భంగా వైదేహి రచించిన 'వైదేహి' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. పలువురు వక్తలను నారాయణం ట్రస్ట్ నిర్వాహకులు సత్కరించి గౌరవించారు.

రైలు ప్రయాణంలో ఆగిన వృద్ధుడి గుండె

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్‌లో శనివారం గుండెపోటుతో ఓ వృద్ధుడు మృతి చెందారు. జీఆర్‌పీ ఎస్సై అరుణకుమారి కథనం మేరకు... విజయనగరం వీటీ అగ్రహారానికి చెందిన మూలా నాగేశ్వరరావు (70) భార్యతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రైల్లోనే గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని ఒంగోలు స్టేషన్‌లో దించారు. భార్య ఇచ్చిన సమాచారంతో కుటుంబీకులకు విషయం తెలియజేశారు.

రేబిస్ వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తలు

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: పెంపుడు జంతువుల నుంచి జంతు ప్రేమికులు, సంరక్షకులకు రేబిస్ వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వై.వి.రమణ సూచించారు. స్థానిక బహుళార్థక పశువైద్యశాలలో శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుంచి రేబిస్, మెదడు వాపు, బర్డ్‌ఫ్లూ, ఎబోలా, ప్లేగు, ఆంత్రాక్స్ వంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. డీడీ జి.మహాలక్ష్మి, ఏడీ కె.వి.రమణ, రాంప్రసాద్, ధర్మారావు, చక్రవర్తి, కన్నంనాయుడు, వేణుమాధవ్, పశువైద్యులు మోహన్, పారా వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.



పెంపుడు కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమణ

నాడీ వ్యవస్థపై ప్రభావం

విజయనగరం రింగురోడ్డు: రేబిస్ వ్యాధి నాడీ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుందని డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు అన్నారు. రేబిస్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఆ వ్యాధి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ శనివారం తన కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు.

కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ సైనిక్ స్కూల్ 1967-1974 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థి దశలోని తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ప్రిన్సిపల్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏయే వృత్తుల్లో స్థిరపడ్డారు, సాధించిన విజయాలను వేదికపై పంచుకున్నారు.



1967-1974 బ్యాచ్ విద్యార్థులు

ఈ బ్యాచ్‌కు చెందిన 15 మంది సాయుధ దళాల్లో అధికారులుగా సేవలందించారు. ప్రస్తుత విద్యార్థులతో మాట్లాడుతూ దేశానికి సేవలందించాలని సూచించారు. పాఠశాల మొత్తం కలియతిరిగారు.

భగత్‌సింగ్, గాంధీ స్ఫూర్తితో..

- ఎస్ఎఫ్ఐ ఫెస్ట్‌లో వక్తల పిలుపు

మెరుగైన సమాజానికి నాంది

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: యువతకు మాదకద్రవ్యాల వల్ల వచ్చే ఆనందం కంటే విద్య, విజ్ఞానంతో ఎన్నో రెట్లు అధికంగా కలుగుతుందని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ ఫెస్ట్‌లో వక్తలు ఉద్ఘాటించారు. గురజాడ కళాభారతిలో శనివారం నిర్వహించిన ఫెస్ట్.. యువతలో స్ఫూర్తిని రగిల్చింది.



నగరంలో విద్యార్థుల ప్రదర్శన

జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బాలాజీ కూడలి మీదుగా గురజాడ కళాభారతి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో గాంధీ, భగత్‌సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సామాజిక బాధ్యత

యువతకు మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలను చాటి చెప్పేందుకు సామాజిక బాధ్యతగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రామ్మోహన్ అన్నారు. మూడు రోజులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించామన్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలు పావని మాట్లాడుతూ యువత ఎక్కువగా గంజాయికి బానిసవుతున్నారని, మహిళలు సైతం మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి.రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సాహితి స్రవంతి రాష్ట్ర కన్వీనర్ చీకటి దివాకర్, జిల్లా కార్యదర్శి సీహెచ్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఫెస్ట్‌లో సారా తాగడంతో వచ్చే అనర్థాలపై గాయకుడు తిరుపతిరావు పాట పాడగా.. బొబ్బిలికి చెందిన విద్యార్థిని సృజన నాన్‌చాక్‌తో ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించింది. ఎస్.కోట నుంచి వచ్చిన విద్యార్థిని సినిమా పాటకు నృత్యరూపాన్నిచ్చింది.



సదస్సులో ఎస్ఎఫ్ఐ నాయకుల సంఘీభావం

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, మహాగని, టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం|| సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 81850 37777.

BUSINESS SERVICES

BUSINESS OFFER

అద్భుత వ్యాపార అవకాశాలు మీ పెట్టుబడికి పూర్తి భద్రత, యూట్యూబ్ చానెల్ పార్టనర్స్, సాటిలైట్ చానెల్ ఫ్రాంఛైజీస్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్, Bank FDS, OTT, షార్ట్ ఫిలిమ్స్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, టూరిజం Etc. 8499973335, 7799799567, 7659977788.

ఇంటి నుండి పనిచేయండి నెలకు 50,000/- వస్తాయి. చదువు లేకపోయిననూ, ఎవరైననూ Work ఫ్రమ్ హోమ్. Ct: 8341699666.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

BATH CLEANING

శ్రీ కనకదుర్గ హౌస్ కీపింగ్ సర్వీస్ మీ ఇంటి వద్దకు వచ్చి పరిశుభ్రంగా సకాలంలో చేయబడును. (టాయిలెట్, హౌస్, సోఫాసెట్, డస్ట్, గ్లాస్, వాటర్ ట్యాంక్ Etc.,) ✆ 8520804641, 9959133591.

HEALTH & CARE

AYURVEDIC

డా|| కె.ప్రసాదరావు M.D (Ay.) గారి సహస్ర ఆయుర్వేద క్లినిక్ : దీర్ఘకాల వ్యాధులకు ఉత్తమ చికిత్స అందించబడును. Cont : R&B గెస్ట్ హౌస్ దగ్గర, SBI ATM వెనుక, విజయనగరం. ✆ 9491930658.

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
ఆదివారం నుండి శుక్రవారం వరకు ఉ 9 గం|| నుండి సా|| 6 గం|| వరకు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

విశాఖ డాక్టర్స్ ప్లాజా
న్యూరో క్లీనిక్ (NIMHANS)
Dr. కోరాడ సురేష్‌కుమార్ M.D.D.M. (Neuro)
మెదడు, నరములు మరియు వెన్నెముక వ్యాధి నిపుణులు
ప్రతి శుక్రవారం
మ|| 12 గం|| నుండి సా|| 5 గం|| వరకు
జిడ్డువారి వీధి, గుమ్చి దగ్గర, దాసన్నపేట రోడ్ కోట జం|| విజయనగరం
08922 - 274243, 9246667726

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

న్యూటన్
(SINGLE PHASE & THREE PHASE)



నువ్వుల పొట్టు తీయు మిషన్
Pulper
తయారీదారులు:
మారుతి ఇంజినీరింగ్
విజయనగరం
Cell: 9848145523

PEOPLE CARE

OLD AGE HOME

SVS Oldage Home, VZM రుచికరమైన భోజనం, వసతి, వంటమనుషులు, ఆయాల సర్వీసు మంచంపట్టిన వయోవృద్ధులకు, సుస్తి పట్టిన వారికి ప్రత్యేక సేవలు Cont: 9440436006, 9347978375.

REAL ESTATE

Buying & Selling of Plots / Flats (2 & 3 BHK) / Individual Houses & House Sites in & Around Vizag & Vizianagaram. ✆ 7569397533 / 7842473219.

FLAT FOR SALE

2BHK, 2 బాత్, 1080 Sft. ఫ్లాట్ ఫర్ సేల్. అవంతి కాలేజి ఎదురుగా, హైవేకి 200 మీ|| దూరంలో పార్క్స్ మరియు ప్లాంటేషన్‌తో. బ్యూటీఫుల్ ఉత్కర్ష లేఅవుట్, తగరపువలస. Con.: 6300076347.

2BHK 900 Sft. West Facing, 2nd Floor at Kolagatlavari Street, Nr. South India Shopping Mall, VZM. Cont.: 7428290686.

2BHK 925 Sft. E/F 5 Yrs. Old Flat Sevasadhan Sainagar, Thotapalem, Near RTC Complex, Gayatri College, Sri chaitanya College, VZM 9933238460.

Flat for Sale: Sai Sravani Residency, Flat F2, 2nd Floor, Sunkaraveedhi, Vizianagaram. Area 900 S.Ft. Ph: 99087 33147.

1200 Sft. N/F, 1250 Sft. E/F 2 B/R 1650 Sft. E/F 3 BR Flats for sale at Vasantha Vihar Layout, Dharmapuri. Direct Builder Cont. 6309524887, 9502493355.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G+3 (డీలక్స్ ఫ్లాట్స్), 900, 1300 sft.లు వరుసగా 20, 28 Lks, N, S/F కార్ పార్కింగ్, లిఫ్ట్, అండర్ కన్‌స్ట్రక్షన్‌లో కలవు. Cont: 7032505552.

VZM - RK టౌన్‌షిప్‌లో RK టవర్స్‌లో గవర్నమెంట్ కాలేజ్ దగ్గర 3rd ఫ్లోర్‌లో 2 B/R 1080 Sft Flat కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. సంప్ర : 9966514213.

విజయనగరం R.K.Township నందు First Floorలో 2 Bed Room Flats, 2 Flats అమ్మకమునకు కలవు. Cont : 9440805682, 9440805683.

Ready to occupy 2BHK Flats for sale in Babametta. MR College Area, Kamma Street Ph : 9000773333.

HOUSE FOR SALE

విజయనగరం డా|| బీసెంట్ స్కూలు దగ్గర & భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ ఇల్లులు అమ్మబడును. నో మీడియేటర్స్. ✆ 9652265417.

VZM, S.కోట, అయ్యన్నపేట దగ్గర సత్యానగర్ లే-అవుట్‌లో ఇండివిడ్యువల్ 3 ఫ్లోర్ బిల్డింగ్, లిఫ్ట్, సెల్లార్ లో మరియు ఇండిపెండెంట్ హౌస్ E/F రెడీగా అమ్మకమునకు కలవు. సంప్ర|| 9959323332, 8121362240.

బొబ్బిలి మహారాణిపేటలో రెండంతస్తుల స్లాబ్ ఇల్లు 13.5x55 కొలతలు గల సౌత్ ఫేసింగ్ ఇల్లు అన్ని సౌకర్యాలతో అమ్మబడును. ✆ 9441429864.

VZM టౌన్ తోటపాలెం RTC కాంప్లెక్స్ దగ్గర సాయినగర్ East Facingతో ఇల్లు అమ్మకానికి కలదు. 302 గజాలు D.No. 8.30-13/1 with full water ✆ 9494014654.

VZM టౌన్ D-మార్ట్ దగ్గర RCC 2 అంతస్తులు ఇల్లు మరియు 270 గజాలలో ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీ సంప్ర: 7780663642, 8754585213.

LAND FOR SALE

నెల్లిమర్ల ఊటగెడ్డ దగ్గర 5.5 ఎకరాలు Land అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 9494012348.

విజయనగరం కిర్తుబర్తిలో తారు రోడ్డుకు ఆనుకొని 2 ఎకరముల మామిడి తోట అమ్మకమునకు కలదు. సంప్ర|| 8555949005, 7658912066.

విజయనగరం NH రోడ్ నుండి 2KM, బొండపల్లి (మం) బిల్లలవలస నుండి తమటాడ దారిలో రోడ్ ప్రక్కన 15 సం|| మామిడితోట 18 ఏలు (పూర్తిగా/పార్ట్) కరెంటు, సోలార్ కలదు. ఫోన్: 9110345901.

2 ఎకరాల భూమి గరివిడి నుంచి తాటిగూడ రోడ్డు నుంచి గర్భం వెళ్లే రోడ్డుకి కొద్ది దూరంలో కుమరాము విలేజ్ దగ్గర అమ్మకం. ✆ 9948195050.

PLOT FOR SALE

BUDA Approved 167 Sq.Yards plots for sale in Komatipalli - Bobbili TBR Engg College. Cost 6,80,000/-. Contact: 9492448528

విజయనగరం తోటపాలెం ప్రదీప్‌నగర్ రోడ్‌లో స్థలాలు (Plots) అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 9494012348.

విజయనగరం, అయ్యప్పనగర్, ఫూల్‌బాగ్ కాలనీ దగ్గర ప్లాట్ నెం. 230 Vuda అప్రూవ్డ్ S/Facing 200 గజాల స్థలము డైరెక్ట్ పార్టీకి అమ్మబడును. ✆ 8125175259, 9059194930.

కేవలం గజం రూ. 9000/- మాత్రమే భోగాపురం NH-16కి అతి చేరువలో తక్షణమే ఇల్లు నిర్మించుకుకు ఇండ్ల స్థలంలు కలవు. ✆ 7842258866, 9705383555.

VZM- VSP హైవే అయినాడ 5th బెటాలియన్ దగ్గర వెంటనే ఇంటిని కట్టుకునే VMRDA ప్లాట్లు అతితక్కువ ధరలో బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9971116164.

267 Sq.Yds West Facing Near main road, Sidhivinayaka Nagar, opp: Phoolbaugh, Vizianagaram. Cell : 8639814432.

విజయనగరం ప్రదీప్‌నగర్ మరియు పద్మావతినగర్ వసంత్ విహార్ వుడా అప్రూవ్డ్ లే-అవుట్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్ర : 9440139666, 9440305444.

VZM కోలగట్ల వీరభద్రస్వామి ఇంటి దగ్గర, నటరాజ్ కాలనీలో 167 గజాలు N/F ప్లాట్ అమ్మకమునకు కలదు. జిల్లాలో వ్యవసాయ భూములు, లే-అవుట్ సైట్స్, డెవలప్‌మెంట్‌కు కావలెను. సం|| శిరుగుడి వాసు ✆ 9866029694.

SITE FOR SALE
383 Sq.yds, East Facing VMRDA Approved site for sale at Akkivaram near BHOGAPURAM AIRPORT
✆ 9966597755 9491080808

BUDA APPROVED PLOTS FOR SALE
బొబ్బిలి పట్టణానికి 4 కి.మీ|| దూరంలో కోమటిపల్లి బస్‌స్టాప్, ప్రముఖ విద్యాసంస్థలు దగ్గరలో బుడా అనుమతి పొందిన LP No: 09/2022 వెంచర్‌లో తక్షణం రిజిస్ట్రేషన్ & ఇంటి నిర్మాణానికి అనువైన ప్లాట్లు 167 చ||గ|| నుండి అమ్మకానికి కలవు.
ప్రత్యేకతలు:
★ 40 Ft BT రోడ్స్
★ 3 Phase Power
★ Bank Loan
TBR ROYAL CITY
బొబ్బిలి. సెల్: 9642997746

388 Sq. Yds. N/F 100 Mts. to Highway, Ready to Construct Plot for Immediate Sale. @ Sivaji Nagar, Vizianagaram. Ph: 9700975507.

Sale- Sri Shanti Suvarnakuteer, 391 SY, WF, Pedada Vil, 3KM from Akkivaram Jn to VZM Road (LP 25/2011). (M) 9440746589.

Tagarapuvalasa Y Jn. Facing NH Bhoomatha Prashant Vihar 183, 180 Anandapuram @ Sontyam Bhoomatha Aroma Valley 167 Sq.Yd. Ph: 9866844433.

234 Sq.Yds. Bheemili Main Road in Gated Community 3 Roads Corner, Only One Plot available. Best Price. 9666235666; 9849424499.

విజయనగరం-అరకు 100 Ft హైవేకు ఆనుకొని కొర్లాం గ్రామ పరిధిలో 6 లైన్స్ హైవే దగ్గరలో 355 చ.గ. లే-అవుట్ ప్లాట్ అమ్మబడును. ✆ 7730818466.

AU, మెడికల్ కాలేజీ, RTO ఆఫీస్, సీతమ్, JNTU దగ్గరలో VMRDA ప్లాట్స్ కలవు. స్టాఫ్‌కు ప్రత్యేక డిస్కౌంట్. Ph: 7799334841

విజయనగరం ఐనాడ జం|| 5th బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ||గ|| E/F ఇంటి స్థలం 40 Ft. రోడ్డుతో ఫర్ సేల్. ✆ 9462555999.

బొబ్బిలి-రామభద్రపురం హైవే ఆనుకొని 340 గజాల స్థలం అమ్మకానికి కలదు. డైరెక్ట్ పార్టీస్ ఓన్లీ ✆ 9996298999.

167 (30x50) గజాలు స్థలం రామనారాయణం దగ్గరలో బైపాస్ రోడ్ ప్రక్కన, చదరపు గజం 8500/-లు మాత్రమే. నో మీడియేటర్స్ సంప్ర : ✆ 7780667934.

రామవరం వద్ద (ఎస్.కోట రోడ్డులో) 200 ft బైపాస్ రోడ్డుకు ఆనుకొనియున్న VUDA L.P. లే-అవుట్ నందు 267 Sq.Yds E/F & 200 గజాలు S/F అమ్మకము కలదు. C : 9908177769.

విశాఖ చుట్టు ప్రక్కల VMRDA అప్రూవ్డ్ ఇళ్ల స్థలాలు స్పాట్ / వాయిదాలతో & బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. గరిమెళ్ల పద్మావతి 9493640700, 9493640600.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన భోగాపురం వెంపడం విలేజ్‌లో గజం కేవలం 6,999/- రూపాయలు. స్పాట్ రిజిస్ట్రేషన్ మాత్రమే: Cont: 9346348999.

Plot కావాలి. KVR Estates Mega Gated Community చెల్లూరు బైపాస్ రోడ్‌లో Plot ఓనర్ మాత్రమే సంప్రదించండి. నో మీడియేటర్స్ ✆ 9493707594.

గజం: 4999/- మాత్రమే. VZM - గజపతినగరం (NH-43) హైవేకి 3 KM దూరంలో స్థలములు మరియు జమ్ము జంక్షన్, గునుపూరుపేట దగ్గర ఉడా ప్లాట్స్ (గు|| 10999/-) కలవు. ✆ 8074200925.

భోగాపురం ఇంటర్నేషనల్ Airportకి అతి సమీపంలో National Highwayకి 1.5 KM Distanceలో Vempadam Village వద్ద 100 చ||గ|| 3,99,999/- కే ఇంటి స్థలం కలదు. Cont : 8247013940, 9666959299.

భోగాపురం నేషనల్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ప్లాట్స్ 1240 చ||గ|| మొత్తంగా గాని, విడివిడిగా గాని అమ్మకం. గజం 19,000/- or తాలూరి టౌన్‌షిప్‌కి ఆనుకొని నార్త్/ ఈస్ట్ కార్నర్ 375గ|| అమ్మకం. గజం: 16,000/- డైరెక్ట్ పార్టీస్ ✆ 9502191141.

PROPERTY FOR SALE

2BHK House in 200 Square Yards in KVR Estates, Sarika for sale. Contact: 9346295125. No Brokers.

TO LET

COMMERCIAL

బొబ్బిలి టౌన్ RTC కాంప్లెక్స్, హీరోహోండా షోరూం ప్రక్కన 1300 Sq. షాపు అన్నిసౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 9949812686, 6302249259.

Ready made Garments Shop size 12x18 Near Railway Station opp. Yamini Lodge, Vizianagaram. Con : 8639687773, 7013552656.

JOBS

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

Service Technicians (M) Qulf: ITI/ Diploma/ Equivalent (Industrial) 2.5 to 3 Lakhs CTC PA (Including variable) Whatsapp resume to : 9348754999 Email: kk@classique.co.in

Wanted Female Staff for Audio and Video Editors cum Graphical Designers. For film based Webchanel required film technical team also. 9063943550 (vskp).

Looking for Principal/ Correspondent for an upcoming School in Vizianagaram. Experience with budget Schools is a plus point. Offering good package on par with market. Ph No : 8247716768 7032021116.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ "శ్రేష్ఠ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్" విజయనగరం నందు ASM., SM., SSMగా పనిచేయుటకు Marketing సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన కమీషన్‌తో పాటు అదనపు ప్రోత్సాహకాలు కలవు. సంప్ర|| ✆ 7036404724.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ శ్రీసూర్య డెవలపర్స్ విజయనగరం నందు G.M, S.M, టెలీకాలర్స్‌గా పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన కమీషన్‌తో పాటు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వబడును. ✆ 9154443344.

PAYTM Wanted FSEs, SKLM Dt. & VZM Dt. 12th pass, 21k Monthly + Incentive on roll Job, Sales Experience 1 Yr. Bike & Smart phone Ph: 6300795655.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

విజయనగరం TAT ITIలో Electrical Instructor మరియు Vocational Collegeకి Principal Postలు కొరకు ఈ క్రింది అర్హత గల అభ్యర్థులు ITIకి వచ్చి సంప్రదించవలెను. అర్హత : Diploma (EEE)/ B.Tech EEE and M.Sc., Bio Chemistry / Micro Biology (Women) Phone : 8330922224, 9553420598.

KHK Group నందు పనిచేయుటకు సేల్స్ పర్సన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్ కలదు. కోళ్ళ బజార్, విజయనగరం. Cont : 8977169444, 9888649444.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28399, 96406 48899.

30 మందికి వంట చేయుటకు అనుభవం కలిగిన ఆడ వంట మనిషి ఉండిపోయేలా కావలెను. 12 వేలు జీతం, వసతి, భోజన సదుపాయం కలదు. కైలాసగిరి వైజాగ్ ✆ 7093485792.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వైజాగ్ & శ్రీకాకుళంలో పనిచేయుటకు టీమ్ లీడర్స్ & ప్రమోటర్స్ కావలెను. అర్హత 10 to డిగ్రీ పాస్ (or) ఫెయిల్ 12 K to 25 K ఇంటర్వ్యూ 30th శ్రీకాకుళం Cont : 8919693509.

నెలకు కనీసం లక్షరూపాయలు సంపాదించుటకు అవకాశం ఉన్న నెం.1 రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీయువకులు, గృహిణులు మరియు పదవీవిరమణ చేసినవారు కావలెను. Con: 9866236413.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

FACULTY/ TEACHERS

Wanted Teachers to Teach Hindi and Social from Classes 6 to 10th (EM) Salary : 18,000/- to 25,000/- Contact: Sri Gayatri Vidyanilayam, Maddilapalem, Madhurawada, VSP. Phone: 9246612798, 9246742789.

HOSPITALITY

గెస్ట్ హౌస్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఉచిత వసతి కలదు. జీతం: 8000+2000 (భోజనం) R K బీచ్, వైజాగ్. Ph: 8374463155, 8985898866.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 90008 66020

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

విరిగిపోయిన మెట్లు



బలిజిపేట మండలంలోని వెంగళరాయపురం, జనార్దనవలస గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావడం లేదు. అంపావల్లి గ్రామం సమీపంలోని వేగావతి నదీ తీరంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు మెట్లు విరిగిపోయాయి. దీంతో అతి కష్టం మీద రెండు నెలల క్రితం ట్యాంకు శుభ్రం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మెట్లు పునర్నిర్మించి ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఆ శాఖ జేఈ వనజాక్షి మాట్లాడుతూ తదుపరి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, బలిజిపేట

ప్రమాదకరంగా గుంతలు

ఇటీవల కురిసిన వర్షాలతో రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. గుంతలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. పాలకొండ- సీతంపేట రహదారిలో సింగన్నవలస కూడలి సమీపంలో ఒకచోట ఏర్పడిన పెద్ద గుంతలతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురయ్యే అవకాశముందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ర.భ శాఖ ఏఈ జగన్‌మోహన్‌రాజు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం



దిష్టి బొమ్మల్లా కుళాయిలు



జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయిలు దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నాయి. ఇంటి గడప దాటిన వెంటనే నీళ్లు పట్టుకోవడానికి మహిళలు ఎదురుచూసినా వారి ఆశ నెరవేరలేదు. కొమరాడ మండలంలో 70 గ్రామాలకు నీరు అందించాల్సి ఉంది. మిగిలిన పనులు పూర్తిచేసి తాగునీరు అందించాలని కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నీరందించడానికి రూ.50 కోట్లు అవసరమని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

– న్యూస్‌టుడే, కొమరాడ

జగనన్న కాలనీలో సమస్యలు

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం గురివినాయుడుపేట జగనన్న కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇక్కడ 95 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా 80 మంది వరకు నిర్మాణాలు చేపట్టారు. మూడున్నరేళ్లుగా కాలనీ రహదారులు, కాలువలకు నోచుకోలేదు. దీంతో ఇళ్ల ముందే మురుగు నీరు నిలిచిపోతోంది. మరోవైపు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. రూ.22.48 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని గృహనిర్మాణ జేఈ వెంకటేష్ తెలియజేశారు.



శ్రమదానంతో గోతుల పూడ్చివేత



పార్వతీపురం శివారు మార్కెట్ యార్డు, డంపింగ్ యార్డు, సూర్యపీఠం సమీప రహదారి గోతులతో అధ్వానంగా మారింది. ఇటీవల వర్షాలతో నీరు నిలిచి చోదకులు అదుపు తప్పుతున్నారు. ఇక్కడ సమస్యను గుర్తించిన ఏఎంవీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కంచర, గడి వీధులకు చెందిన యువత శ్రమదానం చేశారు. నిడగల్లు నుంచి పిక్కరాయి తీసుకువచ్చి గోతులను తాత్కాలికంగా పూడ్చారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ నీలమాంబ దేవాలయం ఎదురుగా వీధి దీపాలు వెలగడం లేదు.
– **ఎస్‌వీ ప్రసాదరావు**

★ వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.
– **ఎస్.సర్వేశ్వరరావు, కమిషనరు**

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? పార్వతీపురం నుంచి బొబ్బిలి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని వెంకంపేట వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – **స్థానికులు**

★ పరిశీలించి ఫ్లెక్సీలు తొలగించేలా చూస్తాం. – **రాజేంద్ర, ర.భ.శాఖ ఏఈ**

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

సీతంపేటలో విలువిద్య ఎంపికలు

సీతంపేట, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విలువిద్య ఎంపికలు అక్టోబర్ 1 నుంచి నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, క్రీడల అధికారి ఎన్.జాకోబ్‌దయానందం తెలిపారు. సీతంపేటలోని ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ మైదానంలో ఉదయం 9 గంటలకు అండర్ 14, 17, 19 విభాగాల్లో ఎంపికలు ప్రారంభం అవుతాయన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని బాలురు, బాలికలు అర్హులని తెలియజేశారు.

నకిలీలు అంటకట్టి.. నట్టేట ముంచి..

మొక్కజొన్నకు భారీగా నష్టం

మక్కువ, న్యూస్‌టుడే: నేలతల్లిని నమ్ముకున్న రైతన్నకు ఎన్నడూ కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పంటలు సాగు చేస్తుంటే ఏదో ఒక రూపంలో కర్షకులు దెబ్బతింటూనే ఉన్నారు. మక్కువ మండలం గిరిజన ప్రాంతంలో నకిలీ విత్తనాలతో వందల ఎకరాల పంట రైతన్నకు కన్నీరు మిగిల్చింది. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పుల ఊబిలో కొట్టిమిట్టాడక తప్పడం లేదు.

మొక్కకు కంకెలు రాక..

మక్కువ మండలంలోని సుమారు 900 ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. కొన్నిచోట్ల పంట దిగుబడి మెరుగ్గా ఉన్నా.. గిరిజన ప్రాంతాల్లో బాగా దెబ్బతింది. నంద గ్రామంలో సుమారు 30 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇక్కడ మొక్కజొన్న కంకె చిన్నదిగా రావడంతో గింజలు రాని దుస్థితి నెలకొంది. ఇంకొన్ని మొక్కలకు కంకెలు కూడా కనిపించడం లేదు. మరికొన్ని గ్రామాల్లోనూ పంటది ఇదే పరిస్థితి అని రైతులు వాపోతున్నారు.



పాడైన మొక్కజొన్న పంట



కంకెలు రాలేదని చూపుతున్న రైతులు

ఎకరాకు రూ.20వేల పెట్టుబడి..

దుక్కి నుంచి విత్తనాల కొనుగోలు, ఎరువులు, పురుగు మందులు, కలుపు తీత వరకు ఎకరానికి సుమారు రూ.20 వేలు ఖర్చవుతాయి. పంట బాగా పండితే 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. మంచి ధర పలికితే రూ.40వేలు నుంచి రూ.50వేలు వరకు ఆదాయం వస్తుంది. పెట్టుబడి పోను రూ.20వేలకు పైగా మిగులుతుంది.

ఎకరాకు క్వింటా కష్టమే...

ప్రస్తుత పరిస్థితిలో ఎకరాకు క్వింటా దిగుబడి రావడం కష్టమని రైతులు బోరున విలపిస్తున్నారు. ఈ విత్తనాలను మక్కువలోని ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేసినట్లు రైతులు చెబుతున్నారు. వీటి కొనుగోలుకు సంబంధించి సరైన బిల్లులు కూడా ఇవ్వలేదని పలువురు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

రైతన్నకు న్యాయం చేస్తాం..

క్షేత్రస్థాయిలో పంటను పరిశీలిస్తాం. రైతులతో మాట్లాడి విత్తనాలు ఎక్కడ కొన్నారో తెలుసుకుంటాం. వాటికి సంబంధించిన బిల్లులతో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.
– శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి

రూ.50వేలకు పైగా ఖర్చు..



మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నాను. సుమారు రూ.50 వేలు పెట్టుబడి పెట్టాను. పరిస్థితి చూస్తే పంట అంతా కలిపి రెండు క్వింటాళ్ల దిగుబడి రావడం కష్టం. పెట్టుబడి పెట్టిన మొత్తానికి వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి. పంట బాగా పండితే రూ.1.20లక్షలు వరకు చేతికొచ్చేది. – **తాడంగి రాజు, నంద**

అప్పులే మిగిలాయి



వ్యాపారుల వద్ద అప్పు తెచ్చి మూడు ఎకరాల్లో మొక్కజొన్న వేశాను. మొక్క ఎదుగుదల కుంచించుకుపోవడంతో అనేక రకాల మందులు, ఎరువులు వినియోగించాను. అయినప్పటికీ పంటలో మార్పు రాలేదు. – **బిడ్డిక చిన చిన్నప్ప, నంద గ్రామం**

అందరూ గృహాలు నిర్మించుకోవాలి



లబ్ధిదారులతో చర్చిస్తున్న పీడీ కేశవనాయుడు

జియ్యమ్మవలస, సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే టి.జగదీశ్వరి అన్నారు. కన్నపుదొరవలసలో ఎంపీపీ సురేష్ అధ్యక్షతన మన ఇళ్లు- మన గౌరవం కార్యక్రమం చేపట్టారు. జగదీశ్వరి మాట్లాడుతూ.. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ★ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ కేశవనాయుడు అన్నారు. సాలూరు మండలంలోని మామిడిపల్లిలో నిర్మాణాలు పరిశీలించారు. డీఈఈ సోమేశ్వరరావు, ఏఈ అప్పలనాయుడు, అధికారులు, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు పురపాలిక పరిధిలో పన్ను వసూళ్లపై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సి.హెచ్.సత్యనారాయణ సూచించారు. శనివారం పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, మెప్మా విభాగాల అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సిబ్బందికి లక్ష్యాలు కేటాయించి పన్ను వసూలు చేయాలని సూచించారు. నీటి సరఫరా, వీధి దీపాలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఈఈ జి.శ్రీరామ్మూర్తి, ఏఈ ఎల్.సూరినాయుడు, మేనేజర్ రాఘవాచార్యులు, ఆర్వో పి.ప్రసాదరావు పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలపై వినతి



రాజారావుకు వినతిపత్రం ఇస్తున్న జిల్లా నాయకులు, సభ్యులు

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: ధూపదీప నైవేద్యాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్చకుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.శ్రీనివాసరావు, ఎం.సంతోష్ కోరారు. కొత్తగా సహాయ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రాజారావును కలిసి వినతిపత్రం ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధి, అర్చకుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. కోశాధికారి ఎస్.మహేష్, సభ్యులు రాము, విశ్వనాథం ఉన్నారు.

నేటి తరానికి భగత్‌సింగ్ స్ఫూర్తి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కలెక్టరేట్ ప్రాంగణం, బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి భగత్‌సింగ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా పార్వతీపురంలో నివాళులర్పించారు. నేటి తరానికి భగత్‌సింగ్ స్ఫూర్తి అన్నారు. ★ బలిజిపేట మండలంలోని పెదపెంకిలో నేతాజీ గ్రంథాలయం వ్యవస్థాపకుడు ఇ.సంజీవినాయుడు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు.

పవిత్రత దెబ్బతీసేలా వైకాపా కుట్ర



వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నాయకులు

బలిజిపేట, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బ తీసేందుకు గత వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నిందని బలిజిపేటలో జనసేన, తెదేపా నాయకులు ఆరోపించారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలూరు బాబు, తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు బి.రామ్మోహనరావు, కార్యదర్శి అప్పారావు ఆధ్వర్యంలో నాయకులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రాయశ్చిత్త పూజలు చేశారు. ఎం.కుమారస్వామి, వెంకటరమణ, పి.ప్రసాదరావు, పి.వెంకటనాయుడు, మార్కండేయులు, సోమేశ్వరరావు, వి.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ లీజు రద్దుకు డిమాండు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బడిదేవర కొండపై గ్రానైట్ లీజును రద్దు చేయాలని ఏపీ రై.సం. జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు డిమాండు చేశారు. శనివారం బడిదేవర కొండ వద్ద నిరసన తెలిపారు. ఇక్కడ తవ్వకాలతో 20 గ్రామాల ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కార్యదర్శి జి.సూరయ్య, సభ్యులు ఉన్నారు.

కార్మికుల సమ్మె వాయిదా

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, చెద నివారణ సిబ్బంది, పర్యవేక్షకులు, కాపలాదారుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 30న సమ్మె తలపెట్టాలని ముందుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమం అక్టోబరు 5కు వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో వివిధ విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ఐటీఐలో 91 సీట్లు భర్తీ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని భద్రగిరి ఐటీఐలో మిగులు సీట్లలో ప్రవేశాలకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. 120 మంది హాజరవగా 91 సీట్లు భర్తీ చేశామని ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ తెలిపారు.

రక్తదానంతో ప్రాణం నిలపొచ్చు

సాలూరు గ్రామీణం: రక్తదానంతో ప్రాణం నిలపొచ్చని సీఐ అప్పలనాయుడు అన్నారు. శనివారం మీకై మేము వెల్ఫేర్ సంఘం, నవోదయ సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తెదేపా పట్టణాధ్యక్షుడు చిట్టి, కె.భీమ, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

ఐటీడీఏ డీడీఎంహెచ్‌వోగా పద్మావతి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ ఉప జిల్లా వైద్యాధికారిణిగా కేవీఎస్ఎన్ పద్మావతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఇక్కడ జగన్మోహన్‌రావు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. పద్మావతి విజయనగరం జిల్లా అలమండ నుంచి వచ్చారు.

184 మందికి వైద్య సేవలు

భామిని: భామినిలో కొత్తూరు శ్రీ భగత్‌సింగ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 184 మందికి వైద్యులు ఎ.అప్పలనాయుడు, కె.రాజేష్, ఎ.శశిధర్ సేవలందించారు.

డీఈఈ బాధ్యతల స్వీకరణ

గుమ్మలక్ష్మీపురం: జలవనరుల శాఖ కురుపాం డీఈఈగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాలకొండ నుంచి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఉదయ్‌భాస్కర్ పార్వతీపురం బదిలీ అయ్యారు. రవికుమార్ ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిశారు.

గోశాలలకు పశువులు

పాచిపెంట: ఒడిశా నుంచి 3 కంటైనర్లలో అక్రమంగా తరలిస్తున్న పశువులను స్వాధీనం చేసుకుని గోశాలకు పంపించినట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పట్టుబడిన కంటైనర్లను సీజ్ చేశామని చెప్పారు. పశువులను గోశాలలకు తరలించామన్నారు.

సంపద కేంద్రం ప్రారంభం

గరుగుబిల్లి: గొట్టివలస, ఎస్ఆర్‌పేట, తోటపల్లి గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి ఒ.ప్రభాకరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. వ్యర్థాలతో పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. ఎంపీడీవో జి.పైడితల్లి, ఈవో పీఆర్‌డీ గోపాలరావు, ఏఈ అఖిల్ ఉన్నారు.

సాలూరులో ప్రజా సమస్యల వేదిక

సాలూరు గ్రామీణం, పార్వతీపురం: సాలూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కలెక్టరు శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పార్వతి తెలిపారు.


ఆలయాల్లో ఏకాదశి పూజలు

బలిజిపేట: బలిజిపేట శ్రీవేంకటేశ్వర, చిలకలపల్లి వేణుగోపాల ఆలయాల్లో అర్చకులు జేబీ హరికృష్ణమాచార్యులు, కె.రాంబాబు ఏకాదశి పూజలు చేశారు. స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాల అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు.

ఇద్దర్ని రక్షించిన లైఫ్‌గార్డులు

పెదవాల్తేరు: పార్వతీపురం, చిత్తూరుకు చెందిన ఎస్.రంగారావు, కె.చైతన్య ఆర్కే బీచ్‌కు వెళ్లారు. పెద్ద కెరటం రావడంతో ఇద్దరూ కొట్టుకుపోయారు. వీరిని అక్కడున్న లైఫ్‌గార్డులు రక్షించారు.

మాకొద్దీ పెంట కుప్ప



బైఠాయించిన వివిధ వార్డుల ప్రజలు


పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: ఇళ్ల మధ్య డంపింగ్‌యార్డు ఎలా నిర్వహిస్తారని స్థానికులు మండిపడ్డారు. ప్రజారోగ్యంతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావును నిలదీశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సీఐ ఎం.చంద్రమౌళి చేరుకొని సమీక్షించారు. ప్రజా సంఘాల నాయకులు రమణారావు, తిరుపతిరావుతో ఎమ్మెల్యే జయకృష్ణ, నాయకులు కొండలరావు, సంతోష్‌కుమార్ చర్చించారు. నాలుగు రోజుల్లో చెత్త తరలింపునకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

భారీగా అధికారుల బదిలీలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్‌లో పలువురు అధికారులు బదిలీ అయినట్లు ఎస్ఈ ఎం.లక్ష్మణరావు వెల్లడించారు. పీవో శ్రీనివాసం, ట్రాన్స్‌ఫార్మర్స్ ఈఈ పణికిరణ్‌కుమార్, డీఈఈలు మాధవనాయుడు, కె.బాలాజీ, ఎం.లక్ష్మీనారాయణను పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ చేశారు.

మెప్మాలో సీవోలకు.. మెప్మా హెచ్‌ఆర్ సిబ్బందికి బదిలీలు జరిగినట్లు ఇన్‌ఛార్జి పీడీ కె.ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం సీవోలు హేమాంబరరావును సాలూరులో బి.దేవిశారద స్థానంలో, ఎస్ ప్రశాంతికుమారిని పార్వతీపురంలో కె.చిట్టమ్మ స్థానంలో, పి.రామలక్ష్మిని సాలూరులోని ఎన్.గణపతి స్థానంలో నియమించారు. విజయనగరంలో పని చేస్తున్న జి.సుజాతకు సాలూరు, ఈశ్వరరావును పార్వతీపురం పంపించినట్లు అధికారులు తెలియజేశారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం



నమూనా చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. కొమరాడ మండలం మార్కొండపుట్టికి చెందిన ఎస్.ఉదయ్‌కుమార్ గతేడాది అనారోగ్యానికి గురవడంతో రెండు కాళ్లు పని చేయడం లేదు. సుమారు రూ.12 లక్షలు ఖర్చు చేశారు. జులై 20న మంగళగిరిలోని ప్రజాదర్బారులో వినతి ఇచ్చారు. ముఖ్యమంత్రి స్పందించి రూ.4 లక్షలు మంజూరు చేశారు. సంబంధిత చెక్కును ఆయనకు ఎమ్మెల్యే గుమ్మలక్ష్మీపురంలో అందజేశారు. నాయకులు మల్లేశ్వరరావు, వెంకటనాయుడు, కళావతి, భూషణరావు, హైమావతి, లోవరాజు తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు రూ.51 వేలు



చెక్కు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితులకు కురుపాంలోని వైరిచర్ల కిశోర్‌చంద్ర దేవ్ డిగ్రీ కళాశాల అండగా నిలిచింది. యాజమాన్యం, విద్యార్థులు రూ.51,116 విరాళాలు సేకరించారు. చెక్కు రూపంలో విశాఖపట్నం ఆంధ్ర విశ్వ విద్యాలయం డీన్ టి.వి.కృష్ణకు శనివారం అధ్యాపకులు, సిబ్బంది అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వి.గురువులు, వైస్ ప్రిన్సిపల్ జి.మహేంద్ర తదితరులున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కారం



పద్మావతిని సత్కరిస్తున్న గ్రామస్థులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జిల్లా స్థాయి పురస్కారం పొందిన కన్నపుదొరవలస ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న మరడాన పద్మావతిని గ్రామస్థులు సత్కరించారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి ఆర్.అన్నపూర్ణమ్మ, గ్రామస్థులు, విద్యార్థులు శాలువా కప్పి సన్మానం చేశారు. పాఠశాలకు ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు. యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు పి.రాణి, మహిళలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో చిత్తుకావొద్దు

గుమ్మలక్ష్మీపురం, కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు సన్మార్గంలో నడవాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని పాలకొండ డీఎస్పీ రాంబాబు అన్నారు. శనివారం గుమ్మలక్ష్మీపురం, కురుపాం పోలీసు ఠాణాలను సందర్శించారు. దస్త్రాలు, ఆవరణ పరిశీలించారు. అనంతరం కురుపాం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదవాలన్నారు. ఎల్విన్‌పేట సీఐ హరి, ఎస్సైలు శివప్రసాద్, బాషా ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రాంబాబు

పరిశ్రమకు చెత్త తరలించాలి



సమస్యలను ప్రస్తావిస్తున్న సభ్యులు

పాలకొండ గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలో డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్లు కమిషనరు ఎస్.సర్వేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. శనివారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సభ్యులు మన్మథరావు, జి.సంతోష్ చెత్త సమస్యపై మాట్లాడారు. పంచాయతీ కార్యాలయం ముందు పేరుకున్న వ్యర్థాలను విశాఖలోని జిందాల్ చెత్తశుద్ధి కర్మాగారానికి తరలించాలన్నారు. టీడీపారాపురం కొండపైకి తరలిస్తే సమస్య తీరుతుందని ఎమ్మెల్సీ విక్రాంత్ అన్నారు. నగర పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాధాకుమారి, పల్లా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టుల భర్తీకి డిమాండు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పురపాలక పాఠశాలలో ఉన్న పోస్టులను ఎస్ఏ క్యాడర్‌కు అప్‌గ్రేడ్ చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు డిమాండు చేశారు. శనివారం సాలూరులో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై సంఘ నాయకులు గోడప్రతులు ఆవిష్కరించారు. పురపాలక ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అర్బన్ ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయేతర సిబ్బందిని కేటాయించాలని కోరారు.



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

లడ్డూ పేరుతో రాజకీయాలు తగదు



మాట్లాడుతున్న మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి

సాలూరు గ్రామీణం, కురుపాం గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: సాలూరు పట్టణం, కురుపాం మండలంలోని కస్పాగదబవలస వేంకటేశ్వర ఆలయాల్లో మాజీ ఉపముఖ్యమంత్రులు పి.రాజన్నదొర, పి.పుష్పశ్రీవాణి, పాలకొండలో ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే వి.కళావతి పూజలు చేశారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు తేలితే దోషులను శిక్షించాలని, రాజకీయం చేయడం తగదన్నారు. అసత్య ప్రచారం చేసి ప్రజలను ఆందోళనకు గురి చేయడం సరికాదన్నారు.

(c) eenadu